ఁ

పాండురంగ శతకము

13140

శ్రీ

పాండురంగ శతకము

గ్రంథకర్త

అంబటిపూడి సత్యనారాయణ.

ద్వితీయసుమము

ఓమ్

శ్రీ

పాండురంగశతకము

గ్రంథకర్త

అంబటిపూడి సత్యనారాయణ

ప్రథమ ముద్రణము

500 ప్రతులు

కవితాకుటీరము

ఏదుబాడు అగ్రహారము

ఈశ్వర సం॥ ఫాల్గునము

1938

చంద్రికా ముద్రాశాల

గుంటూరు

ఓమ్

శ్రీ

పాండురంగశతకము

శ్రీలోలా! మధుసూదనా! సహృదయా! శ్రీయిందిరాచిత్తచో
రా! లావణ్యమయా! గదాధర! విశాలం బైనవక్షోణీస్థలిన్
శ్రీల జ్జూపుచు మానిమానసముల న్నదిరించునీజాడ లెం
దాలోకింపఁగఁ గానరావు శుభనేత్రా! పాండురంగప్రభూ! ౧

నీకారుణ్యసుధాస్రవంతి మునుఁగన్; నీదివ్యనామామృత
ప్రాకట్యంబు, మహానుభావతలఁ బల్మా ర్నోటఁ గీర్తింపుచున్
వైకుంఠస్థమహావిశేషములనే భావింపఁడే యెవ్వఁ డా
కాకోలాశనుఁ డార్తిసంహరణదయా! పాండురంగప్రభూ! ౨

అల వైకుంఠమునందు శ్రీరమణి పాదాబ్జంబు లొత్తంగ, మా
నులు సంగీతముఁ బాడ నిర్జరులు సంతోషంబుతోఁ జామరం
బులు వీవన్ ఫణిరాజుపాన్పుపయి నేపుల్మీరఁ గొల్వుండి ని
స్తులభోగంబులఁ బొల్చునిన్ను మది నుంతున్ పాండురంగ... ౩

అరవిందేక్షణ! భక్తవత్సల! త్రిలోకారాధ్య! సంసారదు
స్తరపాథోనిధిపారదర్శక! మహాత్మా! గానలోలా! చరా
చరసృష్టిస్థితినాశమూల! వరదా! సౌజన్యమూర్తీ! కృపా
భరణా! శ్యామలదేహ! చక్రధర! దేవా! పాంఢురంగ ... ౪

కులుకుం జూపెడి పద్యరత్నముల నీకున్ మాలగా వేయ నే
తొలుదొల్తన్ రచియింపఁ బూనితిని సంతోషంబు తళ్కొత్తఁగా
కలమా సాగదు; కోర్కెలా చెడెను; సంకల్పంబు మొండయ్యె; త్వ
త్సలభానుగ్రహ మాతగాఁ గొని రచింతున్ పాండురంగ ... ౫

పదమాధుర్యము గల్గు క్రొన్నుడుల నా వ్యాసుండు పోతన్నలున్
మొదలౌ దివ్యకవీంద్రబృందములు సొంపుల్మీర నీగాథలన్
సుధ జాల్వార రచించి పూర్ణయశమున్ క్షోణీస్థలిన్ బొందరే;
అది నీ ప్రేమరసప్రవాహమునఁ గాదా! పాండురంగ ... ౬

చిరకాలంబుననుండి నీగుణములన్ జింతించి, నీనామమే
స్థిరమంచున్ మది నమ్మి, సర్వమును నీసేవావిధానంబుకే
సరియం చర్పణఁ జేసి కేల్మొగిచి హర్షంబొందు మాసింగ్రిన్
బరిరక్షింపఁగ రమ్ము లెమ్ము గుణధామా! పాండురంగ... ౭

మొదలంతంబులు లేని నీచరితముల్ మున్నెందరో సత్కవుల్
మది యుయ్యేలలనూఁగ వ్రాసి రతిరమ్యంబైనపద్యాల, న
ట్టిది నాపాత్రము గానిమాట యది యట్లైకాని, సద్భక్తిసం
పద నేమాత్రము భేదమేర్పడదు దేవా! పాండురంగ ... ౮

చలినీటన్ మునుగంగలేను; జపముల్ జన్నంబులున్ సల్ప నా
కిల సాధ్యంబులు గావు; భూతముల సంతృప్తింగ నంజాల; నె
ట్టుల నావానిఁగఁ జేసికొందు నిను పాటుంజిక్కనందాఁక నే
వలతు న్నామమహత్త్వసంపదను దేవా! పాండురంగ ... ౯

అళి పద్మంబునఁగల్గునాసవము నాస్వాదంబుగా నానుచ
ట్టుల; లేమావిచిగుళ్ళఁ గ్రోలఁగఁ జెట్టుంజేరు నాశారికల్
బలె, నీనామసుధారసంబు చవిఁజూడక మక్కువల్హెచ్చె; నో
జలజాతేక్షణా! శ్రీవైకుంఠపురివాసా! పాండురంగ ... ౧౦

లలితంబై, సదసద్వివాదకలనా లక్ష్యంబునై, స్థూలమై
తిలకింపం గనరానిసూక్ష్మమయి, కీర్తింపంగ నుద్వేలమై
తులలేనట్టి ప్రధానరూపమయి, సత్యోపాస్యమై దృశ్యమై
పలుపోకల్నటియించు నీచరిత; దేవా! పాండురంగ ... ౧౧

సిరి నాకేల; విచారభార మగునీశృంగారసంసారసం
కర మేలా, అడియాస లేల, దురితౌఘం బేల, మే నేల, నీ
శ్వర! కాంక్షించెద నీదుపూజలను నాభావంబున న్నిల్చి సు
స్థిరమౌమోక్షపథంబుఁ జూపుమిఁక ధాత్రీశ! పాండురంగ...౧౨

హరివో ధాతవొ అంబికాపతివొ నిర్వ్యాపారివో సాక్షివో
గిరివో వృక్షమవో ఖగేశ్వరుఁడవో గీర్వాణివో లచ్చివో
కరివో మానివొ పాండురంగఁడవొ; లోకాతీత! యేరీతి నిన్
స్మరియింతున్ సెలవిమ్ము క్షీరనిధివాసా! పాండురంగ. ... ౧౩

ఘనచారిత్ర! మహానుభావ! త్రిజగత్కల్యాణధౌరేయ! కాం
చనచేలా! కరుణావిలాస! హరి! సుజ్ఞానంపుమూర్తీ! నిరం
జన! బృందావనలోల! మానిహృదయాబ్జాంతస్స్థలీఖేల! స
జ్జనభృంగోచ్చరసాల! క్షీరనిధివాసా? పాండురంగ ... ౧౪

కులుకుంజూపెడిపద్యరత్నముల నీకున్ మాలగా వేయ నే
తొలుదొల్తన్ రచియింపఁబూనితిని సంతోషంబు తళ్కొత్తఁగా
కలమా సాగదు; కోర్కెలా చెడెను; సంకల్పంబు మొండయ్యె; త్వ
త్సులభానుగ్రహ మాతగాఁగొని రచింతున్ పాండురంగ ...౫

పదమాధుర్యము గల్గుక్రొన్నుడుల నాస్వాదించు పోతన్నలున్
మొదలౌ దివ్యకవీంద్రబృందములు సొంపుల్మీర నీగాథలన్
సుధ జాల్వార రచించి పూర్ణయశమున్ క్షోణీస్థలిన్ బొందరే;
అది నీప్రేమరసప్రవాహమునఁగాదా ! పాండురంగ ... ౬

చిరకాలంబుననుండి నీగుణములన్ జింతించి, నీనామమే
స్థిరమంచున్ మది నమ్మి, సర్వమును నీసేవావిధానంబుకే
సరియంచర్పణఁజేసి కేల్మొగిచి హర్షంబొందు పసాసీనుఁబ్రోన్
బరిరక్షింపఁగ రమ్ము లెమ్ము గుణధామా ! పాండురంగ.... ౭

మొదలంతంబులు లేనినీచరితము ల్మున్నెందరో సత్కవుల్
మది యుయ్యేలలనూఁగ వ్రాసి రతిరమ్యంబైన పద్యాల, న
ట్టిది నాపాత్రము గానిమాట యది యట్లేకాని, సద్భక్తిసం
పద నేమాత్రము భేదమేర్పడదు దేవా ! పాండురంగ ... ౮

చలినీటన్ మునుఁగంగలేను; జపముల్ జన్నంబులున్ సల్ప నా
కిల సాధ్యంబులు గావు ; భూతముల సంతృప్తింగ నంజాల; నె
ట్టుల నావానిఁగఁ జేసికొందు నిను పాటుంజిక్కనందాఁక నే
వలతు న్నామమహత్త్వసంపదను దేవా ! పాండురంగ ... ౯

అళి పద్మంబునఁ గల్గు నాసవము నాహ్లాదంబుగా నానున
ట్లాల; లేమావిచిగుళ్ళఁ బైకొనఁగఁ జెట్టుం జేరు నాశారికల్
బలె, నీనామసుధారసంబు చవిఁజూడన్ మక్కువహెచ్చె; నో
జలజాతేక్షణ! శ్రీవైకుంఠపురివాసా! పాండురంగ ... ౧౦

లలితంబై, సదసద్వివాదకలనా లక్ష్యంబునై, స్థూలమై
తిలకింపం గనరానిసూక్ష్మమయి, కీర్తింపంగ నుద్వేలమై
తులలేనట్టి ప్రధానరూపమయి, సత్యోపాస్యమై దృశ్యమై
పలుపోకల్ నటియించు నీచరిత; దేవా! పాండురంగ ... ౧౧

సిరి నాకేల; విచారభార మగునీశృంగార సంసారసం
కర మేలా, అడియాస లేల, దురితౌఘం బేల, మే నేల, నీ
శ్వర! కాంక్షించెద నీదుపూజలను నాభావంబున న్నిల్చి సు
స్థిరమౌమోక్షపథంబుఁ జూపుమిఁక ధాత్రిన్! పాండురంగ... ౧౨

హరివో ధాతవా అంబికాపతివా నిర్వ్యాపారివో సాక్షివో
గిరివో వృక్షమవో ఖగేశ్వరుఁడవో గీర్వాణివో లచ్చివో
కరివో మానివా పాండురంగఁడవా; లోకాతీత! యేరీతి నిన్
స్మరియింతున్ సెలవిమ్ము క్షీరనిధివాసా! పాండురంగ ... ౧౩

ఘనచారిత్ర! మహానుభావ! త్రిజగత్కల్యాణధౌరేయ! కాం
చనచేలా! కరుణావిలాస! హరి! సుజ్ఞానంపుమూర్తీ! నిరం
జన! బృందావనలోల! మానిహృదయాబ్జాంతస్స్థలీఖేల! స
జ్జనభృంగోచ్చరసాల! క్షీరనిధివాసా! పాండురంగ ... ౧౪

జలజంబందు జనించి, తత్త్వమెఱుఁగఁ సర్వేశుఁడా నిన్ను భ
క్తిలసద్భావముతోడఁ గాంచఁ దపముల్ దీవ్రంబుగా సల్పి జీ
వుల సృష్టించువిధానము న్గనియె దేవుం డైన యా ధాత; యిం
పలరం గొల్చెద నీపదాంబుజము దేవా! పాండురంగ. ... ౧౫

తలపై నొక్కొకపూవు రాల, వ్రజకాంత ల్తోడరాఁ గ్రోవిచే
లలితోల్లాసితరాగమాలికల హేలల్మీఱఁగాఁ బాడి, వా
రలకామ్యంబులఁ దీర్పకుండితివె? యారామంబులో నాఁడు నా
పలుకుల్ ప్రాటియొనర్ప వేదిగతి; దేవా! పాండురంగ ... ౧౬

నీచంబైనపిపీలికంబులను నేసిం మత్స్యరూపప్రభల్
కూర్చాతప్పక గానవచ్చునని యత్యుత్సాహమేపార నీ
వే చెప్పింపవె నాఁడు నుద్ధవునిచే వేప్రల్లె హర్షింపఁగా
నీచారిత్రము నుగ్గడింపఁ దరమా నే పాండురంగ ... ౧౭

భక్తత్రాణపరాయణా! త్రిజగము న్బాలించుగంభీర! ఓ
యుక్తాయుక్తవివేకదీపగురివా! ఓంకారసంభూషణా!
ముక్తిం బాపుహరా! అఘంబులను నిర్మూలించు దేవేశ! నీ
శక్తిం జూపవిదేమి పాల్కడలివాసా! పాండురంగ. ... ౧౮

శ్రీదేవుం డగునిం స్మరింపనని నీచిత్తంబులో నెంచి వీఁ
డా దాసుండని కోపగించితివొ? నిష్ఠ లేమికిం గిన్కయో
ఏదో తెల్పుము కాక మేలగునె? నన్నీరీతి వేధింప నీ
పాదాక్రాంతుఁడ దాసదాసుఁడను దేవా! పాండురంగ ...౧౯

నీకై కాననఁ గొండలన్ దిరిగితి న్నిన్జూడఁగా నెంచి యీ
లోకవ్రాతములెల్ల గ్రుమ్మరితి ముల్లోకంబులం దెందు నీ
యాకారంబును గాంచలేనయితి రమ్మా! సుస్థిరోత్సాహివై
నాకష్టంబులఁ దీర్చికాచుటకు నన్నా! పాండురంగ. ... ౨౦

అతిదుష్టాత్ముఁ డజామిళుండు వృషలీ వ్యామోహమం దూగి కా
మితము ల్దీరఁగ ఘోరకృత్యముల భూమిం జేసి యంత్యంబునన్
సుతునామంబు స్మరించుమాత్రమున విశ్వోద్ధార వైకుంఠమం
దతనిన్ జేర్పవె నన్భరింప దయరాదా పాండురంగ. ... ౨౧

తుదిలేనట్టి విచారకూపమున నన్ద్రోయంగ మేలౌనె? సం
పదలోనైనను నీమహత్వమును సంభావింతునేగాని దు
ష్పథసీమన్ విహరింపనోప నిజ మోపద్మాక్షు! యింతేలరా
యిది సత్యంబో యబద్ధమో తెలియుమోయీ పాండురంగ ... ౨౨

తనచిత్తంబున నిల్పెనో హనుమ సంతాపంబుతో నీపదం
బున కడ్డై యరికట్టెనో గజము; నిన్ బూజించి చింతించు బో
యను రక్షింపఁగ నేగితో; ధృవుని డాయన్ బోవుచున్నాడవో
నను వీక్షింపఁగరా విదేమికత మన్నా! పాండురంగ ... ౨౩

పరితాపానల మార్ప సాగరము నాపై దూకదేలా? మనో
భరమున్ మాడ్పఁగఁ గారుచిచ్చునకు సద్భావంబు లేదేల? భీ
కరమౌ కాలమహోరగం బిపుడు నన్గాటొంద దేలా? ధరా
భరహారీ! హరియింపు జీవితము దేవా! పాండురంగ... ౨౪

ఈసంతాపదవానలంబు స్థిరమై హృద్వీధిలో నాటి యీ
నాసర్వాంగముల దహించెడిని నన్నా! కోసము ల్మైచి నీ
దాసుండంచు బసివాడ నీకరుణ చిందన్ జల్లి చల్లార్చు మ
య్యా! సర్వేశ్వరమూర్తి! శౌరి! శరణయ్యా! పాండురంగ...

వింటి న్నీనులపండువౌనటుల నీవిఖ్యాతచారిత్రముల్
కందు న్గన్నులకర్వదీర చిరప్రఖ్యాతంబులౌ క్షేత్రముల్
సందేహం బిక నేల; శ్రీవ్య మగుని సౌజన్యసంభావనా
నందోద్వేలమున న్రమింతు సురమాన్యా! పాండురంగ... ౨౬

ఎంతో వేడితి మొఱ్ఱవెట్టితిని నే హీనుండనం చెంచితిన్
వింతా! యియ్యది యెందఱొంద రిటు "నే వేదిక్కు మాపాలమా
చింతల్దీర్పు"మటంచుం గుయ్యిడరొ; సచ్చిద్రూప! పాలింపవో
పంతంబెందుకు? తాల్మిం జూడు మింక దేవా! పాండురంగ ...

మనుటే దుర్భరమయ్యె ఘోరమగు నిమ్మాయాప్రపంచంబులో
ననువౌమార్గము గానరాక భవదీయం బైన శ్రీనామమే
ఘనమౌ నౌకగ నేదలంచితిని; దుష్కాలంబొ నాపాపమో
అనఘా! నీదయ జల్లవేమిటికి మేలా! పాండురంగ ... ౨౮

సుకము ల్శాశ్వతమా? ధనంబు స్థిరమా? చుట్టాలు సత్యంబె? పు
త్రికలున్ దారయు నిత్యమా? యరయ మిథ్యారూపమౌ పృథ్వి క
న్నొకయింతేనియుం గానకే జనము పాపౌఘంబు లార్జించు; వి
శ్వకళామూరితి! వీరి కేదిగతి దేవా! పాండురంగ ... ౨౯

నీతో నాఁడెడు గోపబాలకులు నిన్నే గొల్చి నీబోధనా
శ్రీశ్రేయంబుల గోపికలుమానులును; నుదేశకంబుతో మాధవా!
నీతత్త్వంబును దెల్పుమం చడిగి నిర్వేధించుగోపాంగనల్
నీతోఁగూడుట కేమినోచిరో; మురారీ! పాండురంగ ... 30

తమము ద్రాంచి వెలుంగు బాలుకరణిన్ దైన్యంబుతో నొక్కసిం
గము మేకన్ దిలకించి పర్విడినచందానన్ రమానాధ! నే
నముపార్జించినజ్ఞానసంపదలు దుర్జ్ఞానంబునన్ జిక్కి ధ్వం
సమునొందెన్ గతియేమి క్షీరసిధివాసా! పాండురంగ ... 31

జలరాశి స్థలవారిబిందువులు నక్షత్రంబులున్ రేణువుల్
ఫలవృక్షంబులనున్న పత్రములు చేవల్మీర లెక్కింపఁగా
సులభంబైనను సానుగాని సుగుణస్తోముండనౌ నీదులీ
లలు గుర్తింపఁగ నెవ్వఁడోపు శ్రితపాలా! పాండురంగ ...32

హేబృందావనగోపబాల! గిరిధారీ! విశ్వసంరక్షకా!
భూభారాపనయప్రవీణ! వరదా! మోక్షస్వరూపా! మురా
రీ! భేదం బనుమాటఁజూపకుము నీప్రేమాభిలాషుండ, ర
క్షా! బాలుండను రక్షణార్థ మనుదెమ్మా! పాండురంగ...33

ఏకాంతంబున నుండువానికిని దుష్కృత్యంబులన్ జేయుఘో
రాకారుం డగువానికిన్ నిసుగుకున్ రాజిల్లువృక్షంబుకున్
నీకారుణ్యము లేక వెల్గుగలదే? నిర్ద్వంద్వచిత్తుండనై
లోకైకాగ్రవిలాస! గాంచెద కృపాఘా! పాండురంగ ...34

కలుముల్గూర్చ్చపడంతి యున్నదనియా? కైలాసవాసుండు నీ
కులదైవం బనియా? దురాత్ములను గర్గోత్పాటి బ్రహ్మాదివే
ల్పులచే మన్ననలొందినాడననియా? పుణ్యంబులేదంచునా?
పలుకే బల్కఁగ రావు నన్ననవు దేవా! పాండురంగ... 3౫

అటుకుల్బెట్టఁగ జీర్ణచేలుఁడనో! కన్యారత్నమర్పించి యి
ల్లటమున్గోరియొసంగ బాల్కుడలినో లాలింప నందుండనో
ఘటనల్గాంచఁగఁ జండికాపతినో నిష్కాముండనో? వెఱ్ఱియా
రటమేగాని యెవండ బ్రోవ సురవీరా! పాండురంగ ... 3౬

చిరసౌఖ్యంబుల రోతబుట్టినను నీసేవావిధానంబుకే
పరుగుల్బెట్టెడిసాధుపుంగవులతో భాషించుచున్నన్, సరే
అరవిందేక్షణుఁడంచుఁ బాడినను దేహం బుండునందాఁక నీ
యరిషడ్వర్గముబారి కోర్వఁ దరమానా? పాండురంగ ... 3౭

కలలోఁ గాంచినదృశ్యవస్తువులు మేల్కాంచం గనరానివై
కలసర్వస్వము శూన్యమైనయటు లోకంబంతయు న్మాయలో
మిళితంబై మెఱమెచ్చులన్గొలిపి స్తంభీభావము న్గూర్చ్చ యా
వల దుఃఖంబులపాలుసేయు నరు, దేవా! పాండురంగ ... 3౮

లలితంబైన శిరీషపుష్పముల నుల్లాసంబుతోఁ దెచ్చి మా
లలుగా గ్రుచ్చి మృదూక్తులం దనిపి కల్యాణాత్మకం బైననీ
గళమం దున్నతభక్తి వైచి, వని నీగానామృతం బాని వే
తలు హర్షింపరె? పల్కవేల? సురనాథా! పాండురంగ ... 3౯

తృణము ల్కొన్నిఁటిఁ జేర్చి మత్తకరి బంధింపంగ వీలౌను స
ద్గుణసంపన్నతఁ గూర్చి దుష్టులకు సాధుత్వంబిడన్ వచ్చు నా
ఫణికోర ల్పెకలింపగానగును దివ్యంబౌ మణిన్ గాని ధా
రుణి చిత్తం బరికట్టఁజాలరు కృపాళూ! పాండురంగ... ౪౦

చిగురెత్తున్ సుమి యెండుమ్రాకులును కార్చిచ్చైనఁ జల్లారు హీ
నగతిన్ గ్రుమ్మరుచుండు జీవులకు నౌన్నత్యంబు జేకూరు స
ర్వగతుండౌ భవదీయ సత్కరుణయే రవ్వంత జేకూర బొం
దఁగ రాకుండెడిదేమి సంతతవినోదా పాండురంగ ... ౪౧

జగము ల్వ్రేచెడి రాక్షసాధముల నీచక్రాహతిన్ గూల్చి దే
వగణోత్తంసులచేత మన్ననలు కైవారంబులన్ బొందు ని
న్నుఁ గనన్నేరక యైహికంబులకె సంతోషింతురే గాని మా
నుగ నీదేహ మనిత్యమం చెఱుఁగనౌనో? పాండురంగ... ౪౨

ప్రళయంబందు సమస్తజీవులకు నుత్పాతంబుఁ గల్పించి భూ
తలము న్వారిధిఁ గల్పివైచి వటపత్రంబందు బాలుండవై
యాలలం దూగుచు సంతసింతువఁట నిత్యానందివౌ నీకు జీ
వులసృష్టిస్థితినాశము ల్ముదముఁ గొల్పున్ పాండురంగ... ౪౩

చరణాగ్రంబులు నేలమోపి పవనున్ సంధించి సాధింత్రు నిన్
వర యోగీశ్వరులైనవారు త్రుటిలో బ్రహ్మాండనిర్మాత! నా
తరమా? నిన్నుఁ బ్రసన్ను జేయుటలు వేదాధార మెట్లని నీ
స్మరణోద్యజ్ఝరిఁ గ్రుంకులాడుదు రమేశా! పాండురంగ ... ౪౪

అలుకంబూనితొ? యాప్తబంధువుల కామోదంబుఁగూర్పంగ రం
జిలుపూఁదోటల కేగితో? ఖలతతిన్ శిక్షింపఁ జక్రింబుకన్
జిలుగుంబూతలు బెట్టుచుండితివొ? నీ చిత్తంపుఁగారిన్యమో?
జలజాక్షా! గమనింపవేమి? జగదీశా! పాండురంగ ... ౪౫

ఘనసీదివ్యపదారవిందములు నా కన్నన్నులం ముంచి నా
ధనసంపత్తిని నీకునామములనే ధ్యానించుచేగాని పా
వనమూర్తీ! యితరంబు లే నెఱుఁగ నీపాదంబులే యాన న
న్ననుమానింపకు ద్రోహి వీఁడనుచు దేవా! పాండురంగ ... ౪౬

శ్రీభామామణి యంకభాగమున నాసీనుండవైయుండ జిం
తాభారంబున నిన్నుఁగూర్చి యొక సేవండంబు ప్రార్థింపఁ దూ
ష్ణీభావంబున నూరకుండితివె? నిన్సేవించుభక్తాళి చిం
తాభారంబు హరింపమానితివె నేతా! పాండురంగ ... ౪౭

స్థిరసంతుష్టుఁడవైన నీదుదరికిన్ జేరంగ నూహించి యే
మర కేవేళను నీదునామముల నీమంబార ధ్యానించుచున్
వెఱపింపంగఁ బ్రియత్నముల్సలుపు నా నీచాత్మ్యలం జూడు మా
ర్గురు వారందఱు నెట్లుదోలెదవొ? శ్రీ ... పాండురంగ ... ౪౮

తొలి నేఁజేసిన పాపకర్మములు వ్యర్థంజేసి చిత్తంబు నా
కులమొందించుచు గాసివెట్టెడిని; నా గోడు న్విచారింపరా!
బలితంబైన సమస్తతాపహరణ వ్యాపారదక్షుండవౌ
జలజాక్షా! నిను నమ్మినాఁడ శ్రితపోషా పాండురంగ ... ౪౯

దనుజుల్మత్తత వేదబాహ్యులగుచున్ దర్పంబు మిన్ముట్ట చే
సినఘోరంబుల కాగలేక యమరుల్ శ్రీనాథ ! నిన్వేడ వా
రినిఁగూల్పంగ దశావతారముల నుర్వీభారముం బాపు నీ
ఘనతల్తగ్గనె నన్నుబ్రోచిన చికాకా ? పాండురంగ ... ౫౦

అకలంకాత్ముఁడు సాధురక్షకుఁడు సత్యాదీక్షుఁ డబ్జాక్షుఁ డీ
సకలప్రాణివిధాత, నేత, రుచిరస్ఫారాంగుఁడాద్యుండు నా
వికలత్వంబును బారద్రోలునని నే విన్నాఁడ భక్తాళిచే
నకటా ! నన్నిక నేమిజేసెదవో ? దేవా ! పాండురంగ ... ౫౧

ఏనా డుద్భవమయ్యెనో జగము, లేయిచ్ఛన్ బ్రసాదించితో
జ్ఞానాజ్ఞానవిమర్శనాదికము; లజ్ఞానాంబుధిం దాటఁగా
లేనే లేదో యుపాయ మున్నయదో? పాలింపంగ నాశక్తి మొ
త్తానన్ నీకడ లేదో? ఉన్నయదో? తాతా ! పాండురంగ ...

మనుజుల్ కష్టములొందు వేళల ననిర్మాలిస్యమౌ భక్తితో
నినుఁబూజింత్రు ప్రసూనరాజములచే నీగీతము ల్పాడుచు
న్వినసొంపౌనటు, లెన్నిఁజేసినను శౌరీ ! కర్మసూత్రాదిబం
ధనము ల్త్రెంచఁగ శక్యమౌనె యెటులైనన్ పాండురంగ ... ౫౩

పరమేశుం డెటనుండె ? నేపనుల నభ్యస్తంబుఁగావించు, నీ
పరసృష్టిస్థితిలయలేల జేయు ననునీప్రశ్నార్థమున్ దెల్ప నె
వ్వారికిన్ శక్యము ? కన్నవా రెవరు దేవా ! నీప్రభావం బగో
చర మజ్ఞేయ మనంతమయ్య జలజాక్షా ! పాండురంగ ... ౫౪

ఉదకంబందు వసించుమత్స్యము పిపాసోద్రేకముం బాయఁగా
నుదకంబుఁ మదిగోరుచందమున శ్రీయోషాపతీ! తారు నీ
హృదయంబందు వసించియుఁ దెలియ రెన్నే దేశదేశాలఁ ది
ర్గుదు రత్యంతము నిన్నుఁ జూడగఁ గృపాళూ! పాండురంగ... ౫౩

ఆరాత్రించరు హేమకశ్యపుని సంహారంబుఁ గావింపఁగా
వీరాగ్రేసరమూర్తియై నృహరివై పీడంపవే నాడు; భూ
భారంబంత హరింప దాల్చితివి రూపా లెన్నో? సర్వేశ! ని
న్నేరూపంబని నిర్ణయించెదను స్వామీ! పాండురంగ ... ౫౪

లలితంబౌ మురళీరవంబులను దేలంజేసి తానాఁడు మా
నుల, భూజంబుల, గోపబాలకుల, పాంధు ల్గోవులన్ వారలా
ఫలమొందన్ గలకర్మనేమి యొనరింపం గాంచిరో? ఒక్కమా
ర్పలికింపంగదె నీసుధామురళి ధీరా! పాండురంగ ... ౫౫

చోరత్వంబున వేదముల్గొనిననీచుం ద్రుంచువీరుండవా?
పేరాసన్ మురళీరవంబులను దృప్తిం దీర్చుబాలుండవా?
గారాబంబున వ్రేతలం గలయుశృంగారాబ్ధిచంద్రుండవా?
ఏరూపంబున బూజసేసెదను స్వామీ! పాండురంగ ... ౫౬

పసరుం గప్పినకాలమం దసలు నేభావింపఁగాలేదు మా
నస మేత్రోవను బోయెనో యెఱుఁగ స్వప్నంబయ్యె నీపూటనే
మిసిమిం జిల్కెడు నీస్వరూపమును బేర్మిన్ భక్తితోఁ గాంచ నే
నసిధారావ్రతచర్య బూనెదను దేవా! పాండురంగ ... ౫౭

మలినంబైన ప్రపంచనాటకముతో మాకేల ? మా శ్రీధవుం
బలతింజూడఁడు శాస్త్రమం దతఁడు నాహ్లాదంబుగాఁ దెల్పె నీ
పలుకుల్ "పత్రమొ పుష్పమో ఫలమొ నన్ భావించియర్పించువా
రలె నాభక్తు"లటంచు క్షీరనిధిలోలా ! పాండురంగ ... ౬౦

ఓయీ ! నాటకసూత్రధారి ! యిపు డెన్నో నాటకప్రక్రియల్
భూయోభూయముగా రచించి యొకదుర్బోధ్యాటవిన్ మమ్ము నీ
వాయాసంపడఁ జేయు నేమిఫలమయ్యా ! నీకు ? నీపుస్తకా
ధ్యాయార్థంబు గ్రహింప మాతరమ దేవా ! పాండురంగ ... ౬౧

ప్రతికల్పాంతము కొక్కఁడొక్కఁడట నుద్యోగంబు చేబూని పూ
నిక నీరీతిగ నెందఱెందరినో మన్నీలన్ సుబేదార్ల తా
వక మాయాబల పాటవంబున సృజింపన్ జాలి యీశూన్యనా
టకమాడింతు వనాద్యనంతమగు బాటన్ పాండురంగ ... ౬౨

మొదలేదీ? యని గాంచఁబోవు నెడలన్ మూతల్పడు న్నేత్రముల్
తుదియా ? యామడలామడల్ త్రుటుక కెంతో దూరదూరంబుగా
మదికిన్ జిక్కక పారిపోవు; నిఁక నేమాడ్కిన్నినున్ మన్మనః
పదమందున్ గుడికట్టుకొందు యమదీపా ! పాండురంగ ... ౬౩

నిన్నుఁ జింతించుచు నీస్వరూపమును వర్ణింపంగ నుంకించి కా
ననసీమన్ విహరించితిన్ జలధులన్ గన్నార వీక్షించితిన్
ఘనశైలంబుల గాంచితిన్ మదకు నన్నా! మోసమే గాని కో
రినకామ్యంబులు దీరలేదుగద ! దండీ ! పాండురంగ ... ౬౪

కులగోత్రంబులు వన్నెవాసియును నీకుం దృప్తిగానంచు భ
క్తులు దానంబుల ధర్మకార్యముల నెంతో నిష్ఠతో సల్పి జ
న్మలసాఫల్యమునొంది తారకలచందానం బ్రకాశింతు రీ
యిల నేనట్టులఁ జేయశక్తుఁడనె శౌరీ! పాండురంగ ... ౬౫

శ్రుతులేమేమి బఠించెఁ గోతి? భుజగేశుం డేవిధు ల్నేర్చె? సం
తత మేధర్మము నిర్వహించెఁ గరి? పుణ్యంబెద్ది గావించె నా
జతపక్షుల్; నినుఁ గొల్చువారలకు నీసామీప్యము న్గూర్చఁగాఁ
బ్రతినం బూనియు నన్ను బ్రోవ విది మేలా? పాండురంగ... ౬౬

హిమశైలంబునఁ గాని యోగములఁ గానీ స్నానసంధ్యాదికా
ల్యముల న్గాని, సమాధుల న్మతియుఁ గైలాసంబున న్గాని, శ్రీ
ప్రమదానాధుఁడు నిల్చినాఁడె; పరికింప న్గల్ల; యాతండు భ
క్తమనోగోళమున న్వసించునఁట గాదా? పాండురంగ ... ౬౭

సుధఁ బోనాడి విసంబు గొన్నటుల భ్రష్టుం జేరి యోగీశులన్
హృదయస్ఫూర్తిగ వీడివైచినటు; రాయింజూచి మాణిక్యమున్
వృథయంచు న్నదిఁ బారవైచుగతి; నీ విశ్వానురాగంబునన్
హృది నీలీలలఁ గాంచనోచనయితిన్ శ్రీపాండురంగ... ౬౮

ఘనుఁ డాపద్మదళాయతాక్షుపదము ల్గాంక్షింప సంరంభివై
మనమా యత్నముసేయవేల? సమయంబా మీరరాదోయియీ
తనువా యెప్పుడొ బుద్బుదంబుగతి నంతర్ధానమున్ జెందు శం
కను బోనాడుమటంచుఁ దెల్పితిని యెగ్గా పాండురంగ ... ౬౯

నిను వీక్షింపక మూఢమానసుఁడనై నీచాత్ములన్ గూడుచో
తనువా బోవు కృతాంతకింకరులు బాధల్బెట్ట నేతెంతురు; వా
రిని గాంచన్ హృదయంబు బ్రద్దలగు; శౌరీ! కాన నీనామమే
తనివిందీర పఠింతు నెప్డు పరమాత్మా! పాండురంగ ... ౨౦

రవిఁదాకన్ మదిఁగోరుపద్మముగతిన్ రాత్రింబవల్ ఖ్లంబుబిం
దువులన్ గోరిలఁగఁ జాతకంబు జలదంబుల్ గాచియున్నట్లు; స
త్కవు లుల్లాసముమీఱ సత్కవితనే గాంక్షించు పోలిక్కన్ రమా
ధవ! నీదాస్యముఁ గోరుచుండితిని గాదా! పాండురంగ ... ౨౧

అభవా! నీచరణారవిందమకరందాస్వాదనాసక్తుఁడై
శుభము ల్గైకొనె భర్గుఁ డాధ్రువుఁడు పూజ్యుండయ్యె నిర్వీర్యమా
యిభరాజోత్తముబాధ మాసె; మది సంతృప్తిన్గనెన్ మర్కట
ప్రభుఁడా భానునిసూతి; యున్నతప్రతాపా! పాండురంగ ... ౨౨

స్థిరసంకల్పముతోడ నీచరణరాజీవంబులన్ మన్మనః
పరముం జేసితి; సత్యమూర్తివని జంభారాతిముఖ్యుల్ నినున్
బరివేష్టించి శుభంబుల న్గొనరె నాప్రార్థమానా? నిరా
దరమున్ జూపెద వింక నైన దయరాదా? పాండురంగ ... ౨౩

ధన మీయంగదె ధర్మకార్యముల విస్తారంబుగాఁ జేయు; మీ
రినత్యాగం బిటు లిమ్ము యాచకులయార్తిన్ బాపఁగా నిత్య మీ
శుని ధ్యానింపఁగ నిశ్చలత్వమును సుశ్లోకా! ప్రసాదింపుమా
ఘనకారుణ్యవిలాస! భక్తజనరక్షా! పాండురంగ ... ౨౪

సిరియే సర్వజనానురంజకము విస్తీర్ణప్రపంచంబులో
సిరి లేకుండినఁ గండ్లఁజూడ రకటా! శ్రీదేవినే భార్యఁగా
నరవిందాక్ష! నరింపవా? మునుపు; నాకా భాగ్యము ల్గూర్పవా
చరణంబంటి భజింతు; పాల్కడలివాసా! పాండురంగ... ౭౫

ధనమాహాత్మ్య మెఱింగి, పాల్కడలిమధ్యంజేరి పద్మాలయా
వనిత న్నీవు గ్రహించి భర్గునకు వహ్వా! కాలకూటం బొసం
గినకృష్ణా! నను మోసగింపకుము లక్ష్మిన్ వేగ నాకిమ్ము; కో
రినవానిన్ దయసేయుటే పనిగదా! శ్రీపాండురంగ ... ౭౬

కనకం బుండిన స్వర్గరాజ్యపదమున్ గల్పింపఁగావచ్చు; నీ
కనువౌ సేవ లొనర్పఁగానగును; బ్రహ్మానందమానట్లు భో
జనదానం బొనరింపనౌ నొసగు మీశా! లక్ష్మినిన్; జీర్ణచే
లున కిట్లిచ్చితి వంతసంపద గృపాళూ! పాండురంగ ... ౭౭

జనకుం జెప్పుడు పుత్రుకోర్కెల మహోత్సాహంబుతోఁదీర్చుచున్
తనచిత్తంబున హర్షమొందుటవి యంతన్నైజమయ్యా! జగ
జ్జనకా! వేడెడిదేమి? నీ వెఱుఁగవే జాగేల? దీవ్యత్కృపాం
జనము స్గన్నుల దిద్దుకొమ్మసురశిక్షా! పాండురంగ ... ౭౮

సమరం బాసురకృత్యమౌట భవనాశా! కృష్ణ! నాబంధువ
ర్గములన్ జంపి తదీయరక్తనివహార్త్తం బైనయీభూమిపిం
డము నాకేటికి? యన్నయజ్ఞునికిన్ టౌటోటు మాట ల్వచిం
చి మురారీ! భువిబాధ మాన్పితివి వాసిన్ పాండురంగ ... ౭౯

నిను శాక్తేయులు దేవియందుర్; శివుఁడే నీవందుర్ శైవుల్; పరే
శునిగా నెంతురు యోగిపుంగవులు; విష్ణుఁ జేసినా ర్వైష్ణవుల్
నిను నల్లాయనియందుర్ మ్లేచ్ఛు లిఁక లేనేలేఁడు దేవుం డటం
చని వాక్రుత్తురు బౌద్ధు లిం దెవఁడవయ్యా! పాండురంగ...౮౦

జలదంబు ల్గుమిగూడియుండుతరి ఝంఝామారుతం బొక్కఁ డా
వలికిం వానిని బారఁద్రోలినటు భవ్యప్రేష దివ్యాంశుగా
వలి నజ్ఞానపటంబుఁ జీల్చుము; భవద్వాత్సల్యముంజూప ని
ర్మలకాలం బిది శ్రీవికుంఠపురిధామా! పాండురంగ ... ౮౧

తెలుఁగుంబాసకు వన్నెఁబెట్టిన మహార్ఘమంతులౌ తిక్కనా
దులు నిద్రించిరి కాలగర్భమున, వాతూలంబులో దివ్వె లీ
యిలయం దుండెడి స్థూలకాయములటం చెంతో విచారించి వా
రలు విజ్ఞానమునొంది నిన్గలిసిపోరా? పాండురంగ... ౮౨

నను నీభూమికిఁ బారఁద్రోలి, జనసంఘంబందుఁ గుల్కించి, తీ
రనికష్టంబులపాలుజేసి తుద కౌరా నీపదాంభోజముల్
తనివిందీరని పద్యరత్నముల నారాధింపుమం చాజ్ఞని
చ్చిననాతండ్రివి నీవుగావె వరదా? శ్రీపాండురంగ ... ౮౩

సంసారార్ణవమందు మున్గుచు దురాశాపాశబద్ధుండనై
హింసల్జేసితి నెక్కు లెట్లువిడునో యీపాపపుంబంధముల్
సంసిద్ధుండను నిన్నుఁగొల్చుటకు వాత్సల్యంబుఁజూపించు మో
హంసాకార! పరేశ! క్షీరనిధిధామా! పాండురంగ ...౮౪

సిరి యిల్లాలఁట, పుష్పశయ్యయఁటగా శేషాహి, యావాసమం
దిర మో క్షీరపయోధి; పుష్పశరవాణీశు ల్తనూసంభవుల్

గరుడుండున్ బవనాత్మజుండు భటులై కారుణ్య మార్ద్వంతు రా
ర్య! రమేశా! భవనాశ! క్షీరనిధివాసా! పాండురంగ...౫౫

శ్రీలోలాక్షివిలాసవీక్షణాలు గర్వించేసెనా? నారదుం
డాలాపించెడిశ్రావ్యగీతికలు నిన్ హర్షాన్వితుం జేసెనా?
గోలంబుచ్చిరొ గోపికాసతులు? నాగో డేలయాలించి నీ
పాలంజేర్పవు? భక్తపాలుఁడవుగావా? పాండురంగ ... ౫౬

ఎటనో పండరిపట్న మున్నదని ప్రావృట్కాలమేఘంబుకై
గుటక ల్మ్రింగుచకోరకంబుక్రియ సంకోచంబులన్ మాని ప
ర్యటన సేయఁదలంతు నెప్పటికి నాకాభాగ్యముల్గూర్తు, వ
క్కట! నీచిత్తము శౌరి! భక్తజనరక్షా! పాండురంగ ...౫౭

జవసత్త్వంబులు జారిపోవునెడ నిష్ఠల్గల్గునా? నాకు నీ
స్తవము ల్సేయఁగ; పుణ్యతీర్థముల చెంతన్ జేర విజ్ఞానము
ద్భవమౌనా? ధన మిత్త్రరా సుతులు? కావన్ రమ్ము నేనిప్పుడే
భవబంధమ్ములఁ ద్రెంపివైచెదను దేవా! పాండురంగ ... ౫౮

ఏవిద్యన్ పఠియింపఁగావలయు నేయేపూలతో నర్చనం
జేవేళన్ నెరవేర్పఁగావలయు నేవృత్తంబులన్ వ్రాసి నా
భావంబందున నిల్పఁగావలయు నే ప్రార్థించుచున్నాఁడరా
నీవృత్తాంత మొకింత దెల్పు మిఁక తండ్రీ! పాండురంగ ... ౫౯

తనచేతస్గలద్రవ్యమంతయును జూదంబందుఁ గుల్కించి "నా
ధనసర్వస్వము మాసెనం" చతివిషాదంబందుచున్నట్లు లీ
తను వేరోగము బారికోఁ బడఁగ వ్యర్థంబయ్యె నాజీవనం
బనిచింతించిన లాభమేమి? పరమాత్మా! పాండురంగ... ౬౦

విసమున్ మెక్కినచండికాపతివి నీవేగావె? స్త్రీరూపివ
య్యు సుధన్ బంచినసిందుజవ్వనివి కావో నీవు సత్యంబుకై
యసురుం డాబలి దానమీయఁగనె యాహ్లాదించి పాతాళరా
జ్యసుఖంబు ల్దయసేయు నేతవుగదయ్యా పాండురంగ... ౯౧

తనయానృత్యముఁ జూచి పొంగునొకఁడీదౌర్భాగ్యపుంజీవనం
బనఘా యేమిటికంచు నేడ్చునొకఁ డాహా దేవ! యీలోకమం
దున సౌఖ్యంబులనందువాడెవఁడు? వ్యర్థుల్గారె? నీభక్తులై
నినుఁజింతింపనివాఁడు భావజునితండ్రీ! పాండురంగ... ౯౨

బాలుం డాటలు మాని తల్లికయి యేడ్వంజూచియే యామె యే
పాలో బోసియు కౌఁగిలిచ్చునటు లీప్రాపంచికప్రక్రియల్
మూలంద్రోచియు మొత్తువెట్టినఁగదా! మోక్షార్హులం జేయుటల్
నీలీల ల్గ్రహియింపనేర రిల తండ్రీ! పాండురంగ ... ౯౩

అరివీరు ల్భయమందఁ గుంభజుఁడు భీష్మాదుల్భ్రమంజెంద, వీ
సరఁజెందన్ గురురాజు, పార్థునకు పజ్జంజేరి సంగ్రామ సా
గర ముత్తాతల నూపియుండు టది భక్తగ్రామణుల్ నీహితా
దరగీతోక్తులచేఁ దరించుటకుఁగాదా! పాండురంగ ... ౯౪

అరుగో ! జ్ఞానధనంబు దోచికొని, సన్నాశోదధిన్ ముంపఁ జా
ల రసాభాసముఁజేయుచుండు నరిషడ్వర్గంబు; పోకార్వఁగాఁ
గరుణన్ జిల్కుచు రమ్మ రమ్మ జడుఁడన్ గాఠిన్యముంబూన నె
వ్వరినిన్ వేడుదు, చుట్ట మెవ్వరిక దేవా! పాండురంగ ... ౯౫

అరయఁగ జ్ఞాని యెవండు? స్వచ్ఛ మగునీయాకారముంగాంచి నీ
వరము ల్గొన్నఘనుం డెవండు ? జనులో వారిష్టమౌనట్లు వే
సరి వాక్రుత్తురు కొన్ని పేరులను, మాత్సర్యంబుఁ బోనాఁడి నీ
స్మరణఁ జేయక యెట్టివెఱ్ఱులొకొ శ్రీశా! పాండురంగ ...౯౬

నవ్వంజేయుదు వొక్కచోట మఱలన్ బాధింతు వేఱొక్కచో
టవ్వుం దవ్వులఁ గానుపించి యొకచోఁ దాల్మిన్ బ్రసాదింపవో
రవ్వం బెట్టుచుఁ గష్టముల్గొలిపి కర్మంబంచుఁ జూపించుని
న్నవ్వం డోపు గ్రహింప, క్షీరనిధిశాయీ ! పాండురంగ ...౯౭

నురుగు ల్గ్రక్కుచుఁ బాఱి శైలముల కన్నుల్గప్పి, ద్రవ్యాశ, సా
గరుపొందు న్నదిఁ గోరువాగులగతిన్, గష్టంబులన్ దూల్చి సు
స్థిరమౌనీపురమందుఁ దావొసఁగి నాచే సేవలన్ గొందువం
చరవిందేక్షణ ! యెంచుచుండితినిగాదా ! పాండురంగ ...౯౮

పృథివీచక్రము బొంగరంబుగతి నుద్వేలంబుగా వృత్తముల్
చదలున్, సూర్యుడు, చంద్రుడాదిగలనక్షత్రంబులున్ సర్వది
క్ప్రదముల్, సర్వజగత్ప్రజావితతి; వీతోదారమై పోవఁ ద్రి
ప్పుదు వేలా ? యిది నీవినోదమగు నేమో ? పాండురంగ...౯౯

శ్రీనాథా! కుటిలాలకంబగుచు గాసింబెట్టుబంధాల న
న్నా! నన్ దింపకుమోయి; దీనుఁడను సుస్నాతుండనై భక్తిచే
యీనాలేఖిని గూర్చుముత్తెముల నోపృథ్వీశ! నీకంఠ దే
శానన్ హారముగా రచించితిని;శ్రీశా! పాండురంగప్రభూ! ౧౦౦

గుంటూరు, చంద్రికా ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడినది.